


# నవభూమి

## తెలంగాణ అనుబంధం

13 మార్చి ,2025 గురువారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


# కేసీఆర్ ఫ్యామిలీపై సీఎం రేవంత్ ఫైర్



**హైదరాబాద్, మార్చి 12, (నవభూమి న్యూస్):-** రవీంద్రభారతిలో జూనియర్ లెక్చరర్, పాలిటెక్నిక్ లెక్చరర్ల ఉద్యోగాలకు ఎంపికైన 1,532 మందికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. 1292 జూనియర్ లెక్చరర్స్, 240 పాలిటెక్నిక్ లెక్చరర్స్ పోస్టులకు నియామక పత్రాలు పంపిణీ చేశారు సీఎం. ఈ సందర్భంగా నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్న వారికి సీఎం అభినందలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన మాటల ప్రకారం 57,946 ఉద్యోగ నియామకాలు చేపట్టామని గర్వంగా చెబుతున్నామన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో అయినా మొదటి సంవత్సరంలోనే 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు చేపట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో అభివృద్ధి పథంలో నడిస్తే భవిష్యత్‌తరాల అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగం కూడా ఒక కారణమన్నారు. తెలంగాణ సాధనలో నిరుద్యోగులది కీలకపాత్ర అని చెప్పుకొచ్చారు. కేసీఆర్ కుటుంబంలో ఉద్యోగాలు పోవడం వల్లే ఇప్పుడు నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఉద్యోగ నియామకాలు చేపట్టలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 50 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టామని తెలిపారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని గ్రహించాలన్నారు. 55 రోజుల్లోనే 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామన్నారు. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పడిపోవడం ఆందోళనకరమన్నారు. కొత్తగా నియామకమైనవారు తెలంగాణ భవిష్యత్‌ను తీర్చిదిద్దాలని సూచించారు. ఉద్యోగాలపై కోర్టుల్లో చిక్కుముడులు విప్పుతూ సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. ప్రైవేట్ స్కూల్స్‌తో ప్రభుత్వ పాఠశాలలు ఎందుకు పోటీ పడట్లేదని ప్రశ్నించారు. ఈ సమస్యను పరిష్కరించాల్సింది ప్రభుత్వం, ఉపాధ్యాయులే అని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతీ ఏటా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతోందన్నారు. ఎక్కడ లోపం ఉందో ఒక్కసారి ఆలోచన చేయాలన్నారు. విద్యార్థులపై ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదని.. అది వారి భవిష్యత్‌కు పెట్టుబడి అని చెప్పుకొచ్చారు. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పెంచాలని తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లలో విద్యాప్రమాణాలు పెంచేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను నిర్మించ బోతున్నామన్నారు. ఇటీవలే 55 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం రూ.11000 కోట్లు కేటాయించామని తెలిపారు. విద్యార్థి, నిరుద్యోగుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని సీఎం చెప్పారు. చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యం ఉండాలన్నారు. ప్రపంచమంతా తెలంగాణ వైపు చూస్తోందన్నారు. ఐటీ, ఫార్మా రంగాల్లో ప్రపంచానికే తెలంగాణ నుంచి ఎగుమతులు జరుగుతున్నాయన్నారు. చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. క్రీడలు మన దేశ ప్రతిష్టను పెంపొందిస్తాయని చెప్పుకొచ్చారు. క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం కల్పించామన్నారు. బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చామన్నారు. పారాలింపిక్స్ క్రీడాకారిణి దీప్తికి గ్రూప్-2 ఉద్యోగం ఇచ్చామని అన్నారు. కొంతమంది స్టేచర్ స్టేచర్ అని మాట్లాడుతున్నారని.. స్టేచర్ ఉందని విర్రవీగినవారు స్టెచర్ మీదకు వెళ్లారన్నారు. స్టేచర్ అనేది స్థానానికి తప్ప వ్యక్తులకు ఉండదని తెలిపారు. కేసీఆర్ తమకు వారసత్వంగా ఇచ్చింది అప్పులు, తప్పులు మాత్రమే అని అన్నారు.

ప్రతీ నెలా రూ. 6500 కోట్లు కేసీఆర్ చేసిన అప్పులు తప్పులకే సరిపోతుందన్నారు. రాష్ట్రానికి కేసీఆర్ ఆర్థికంగా క్యాన్సర్ ఇచ్చారని.. క్యాన్సర్ ముదురుతుంటే రాష్ట్రం దివాళా తీసిందంటారా అని అంటున్నారని.. వాస్తవాన్ని ఎన్నాళ్ళు దాచిపెడతారని అన్నారు. తాను వాస్తవాలు చెబుతుంటే దిగిపో దిగిపో అని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబం మొత్తం ఫ్యామిలీ ప్యాకేజ్‌లా అబద్ధాలు మాట్లాడు తున్నారన్నారు.

'అబద్ధాల ప్రాతిపదికన తాను రాష్ట్రాన్ని నడపను. వాస్తవాలు మీతో పంచుకుని రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తా. తెలంగాణలో భావితరాల భవిష్యత్ నిర్మాణానికి మీ సహకారం అవసరం. ఎంతసేపు సీఎం కుర్చీని లాక్కుంటామంటే ఎలా.. నన్ను పనిచేయనివ్వాలి కదా మీరు' అంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు

# కూకట్‌పల్లిలో చైన్ స్నాచింగ్

- ❑ ఇంటి లోపలికి వెళ్లి మహిళల మెడలో నుండి పుస్తెలతాడు తెంపుకొని పరారైన దుండగుడు



**కూకట్‌పల్లి, మార్చి 12, నవభూమి ప్రతినిధి:** ఇంటి లోపలికి వెళ్లి మహిళ మెడలో నుండి ఓ దుండగుడు పుస్తెలతాడు తెంపుకొని పరారైన సంఘటన స్థానికంగా పలువురి మహిళలను భయభ్రాంతులకు గురిచేస్తోంది. ఈ సంఘటన కెపిహెచ్బి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. లక్షల మంది జనంతో.. నిత్యం రద్దీగా ఉండే ఏరియా అది. అందులోనూ కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు టెంపుల్ ఏరియా అంటే 24 గంటలూ జనం తిరుగుతూనే ఉంటారు. అలాంటి ఏరియాలో.. ఓ చైన్ స్నాచర్ దర్జాగా ఇంట్లోకి వచ్చి మరీ.. మెడలోని బంగారం గొలుసు లాక్కుని వెళ్లటం సంచలనంగా మారింది. బుధవారం ఉదయం 6 గంటల సమయంలో.. కేపీహెచ్ బీ టెంపుల్ బస్టాప్ సమీపంలోని ఓ ఇంటి ముందు.. ఓ మహిళ ముగ్గు వేస్తుంది. ముసుగు ధరించిన ఓ కుర్రోడు, మంచి నీళ్లు కావాలంటూ ఆ మహిళను అడిగాడు. మంచినీళ్ల కోసం ఆ మహిళ ఇంట్లోకి వెళ్లగానే.. ఆమె వెనక ఆ చైన్ స్నాచర్ కూడా వెళ్లాడు. ఆ మహిళ ఇంట్లోకి వెళ్లిన వెంటనే.. వెనక నుంచి మెడలోని బంగారం మంగళసూత్రం లాక్కుని బయటకు పరిగెత్తాడు. షాక్ అయిన మహిళ పెద్దగా కేకలు వేస్తూ ఇంట్లో నుంచి వీధిలోకి పరుగులు తీసింది. అప్పటికే చైన్ స్నాచర్ అక్కడి నుండి వేగంగా పరిగెత్తుకుని పరారయ్యాడు. ఈ ఘటనతో కేపీహెచ్ బీ కాలనీ ఉలిక్కి పడింది. చైన్ స్నాచర్లకు ఇంతకు బరితెగించారా అంటూ, కాలనీ వాసులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన అంతా ఆ ఇంట్లోని సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యింది. సీసీ ఫుటేజ్ ఆధారంగా కేసు నమోదు చేసి పోలీసులు విచారణ చేస్తున్నారు.

## 11 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు

# బీఏసీలో నిర్ణయం



**హైదరాబాద్, మార్చి 12, (నవభూమి న్యూస్):-** తెలంగాణ అసెంబ్లీ బీఏసీ సమావేశం ముగిసింది. అసెంబ్లీ పనిదినాలపై సమావేశంలో చర్చించారు. అసెంబ్లీలో స్పీకర్ ఛాంబర్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈనెల 27 వరకు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. ఈనెల 19న బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. రేపు (గురువారం) గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానాన్ని ప్రవేశపెట్టి.. దానిపై చర్చించి ఆమోదం తెలుపనున్నారు. అలాగే 14న హోలీ పండుగ నేపథ్యంలో సెలవు ప్రకటించారు. 16న ఆదివారం. 17న ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధతపై చర్చించనున్నారు. 18న బీసీ కులగణన, రిజర్వేషన్లపై చర్చ జరుగనుంది. 19న బడ్జెట్‌ను శాసనసభలో ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. 21న బడ్జెట్‌పై చర్చించనున్నారు. అలాగే మూడు రోజుల పాటు పద్దులపై చర్చ జరుగనుంది. 27న ద్రవ్యవినిమయ బిల్లుకు ఆమోదం తెలుపుతారు. దాదాపు 11 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరుగనున్నాయి. కనీసం 20 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని స్పీకర్ దృష్టికి బీఆర్ఎస్ నేతలు తీసుకెళ్లారు. అయితే ఈనెల 27 వరకు సభను నిర్వహించాలని బీఏసీలో నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ నుంచి హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, బిజెపి నుండి మహేశ్వర్ రెడ్డి, సీపీఐ నేత కూనంనేని సాంబశివరావు, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్ ఓవైసీ హాజరయ్యారు. కనీసం 20 రోజులు అసెంబ్లీ నడపాలని బీఏసీలో డిమాండ్ చేశామని మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. బీఏసీ సమావేశం తర్వాత మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాజీ మంత్రి మాట్లాడుతూ.. ప్రశ్నా పత్రాలు లీక్ అయినట్లు.. అసెంబ్లీ బిజినెస్ ముందే లీక్ అవటంపై అభ్యంతరం తెలిపామన్నారు. ప్రతిపక్షాలకు మైక్ ఇవ్వొద్దని సీఎం స్వయంగా స్పీకర్‌ను బుల్డోజ్ చేస్తున్న విషయాన్ని బీఏసీలో లేవనెత్తామని తెలిపారు. సంఖ్యా బలాన్ని బట్టి బీఆర్ఎస్‌కు సభలో సమయం ఇవ్వాలని కోరామన్నారు. తమ విజ్ఞప్తికి అంగీకారం తెలిపారన్నారు. రైతాంగ సమస్యలు, తాగు సాగు నీటి సమస్యలపై చర్చించాలని కోరామని.. వివిధ ప్రాజక్టులు కూలిపోవటంపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేశామన్నారు. మంత్రులు సభకు ప్రిపేర్ అయ్యి రావాలని కోరామన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధికి స్పీకర్ చొరవ తీసుకుని నిధులు ఇప్పించాలని కోరినట్లు చెప్పారు. నదీ జలాల వినియోగంలో విఫలం రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీఏసీలో చెప్పామన్నారు. ఏపీ నీళ్ళు తరలించుకుపోతుంటే రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూసిందని విమర్శించారు. బిల్లులు చెల్లింపుకు 20 శాతం కమిషన్ విషయాన్ని అసెంబ్లీలో చర్చించాలని కోరినట్లు తెలిపారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకపోవటం చర్చించాలని, బార్స్, వైన్స్, బెల్ట్ షాపులు పెంచటంపై చర్చించాలని కోరినట్లు చెప్పారు. ఎల్ఆర్ఎస్ ఉచిత హామీపై చర్చ జరపాలని డిమాండ్ చేశామన్నారుర. కాళేశ్వరం ప్రాజెక్టును కూలిన పిల్లర్‌ను కావాలనే నిర్లక్ష్యం చేస్తున్నారని బీఏసీలో చెప్పామన్నారు. నిరుద్యోగభృతి, జాబ్ క్యాలెండర్ పై అసెంబ్లీలో చర్చించాలని బీఏసీలో కోరినట్లు హరీష్ రావు వెల్లడించారు.

# హైదరాబాద్‌లో భారీ పేలుడు



**హైదరాబాద్, మార్చి 12, (నవభూమి న్యూస్):-** హైదరాబాద్ నగరం పరిధిలోని ముషీరాబాద్‌లో బుధవారం రాత్రి భారీ పేలుడు సంభవించింది. స్థానికంగా ఉన్న ఓ ప్లాస్టిక్ గోదాంలో భారీ పేలుడు సంభవించడంతో ఓ కార్మికునికి తీవ్ర గాయాలయ్యాయి.

పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. భోలక్‌పూర్ గుల్షన్ నగర్ కట్ని కాంట సమీపంలో ప్లాస్టిక్ గోదాం నిర్వహిస్తున్నారు. అందులో బీహార్‌కు చెందిన ఇసాక్ అహ్మద్(28) ప్లాస్టిక్ వస్తువులు పగులగొట్టి శుభ్రపరిచే పని చేస్తున్నాడు. ఈ క్రమంలో ఓ కెమికల్ డబ్బా పగులగొడుతుండగా భారీ శబ్దంతో పేలుడు సంభవించింది. దీంతో ఏం జరిగిందో అర్థం కాకపోగా అందులో పని చేస్తున్న ఇసాక్ అహ్మద్ తీవ్రంగా గాయపడ్డాడు. పేలుడు ధాటికి చేతులు, ముఖం, కాళ్లకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు చికిత్స నిమిత్తం అతన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## దోమ మండలం యువకుడు



**పరిగి,మార్చి 12 ( నవభూమి):-** దోమ మండలం బ్రాహ్మణపల్లి పెద్ద తండా కు చెందిన నేనావత్ మాణిక్య నాయక్ కుమారుడు నేనావత్ అనిల్ టీజీపీఎస్సీ గ్రూప్-2 ఫలితాలలో ఉత్తమ ర్యాంక్ సాధించారు.తెలంగాణ గ్రూప్ -2 పరీక్ష ఫలితాలలో నేనావత్ అనిల్ ఓపెన్ కేటగిరిలో 106వ ర్యాంక్, ఎస్సీ ఎస్టీ కేటగిరీలో నాలుగోవ ర్యాంక్ సాధించారు.దీంతో కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు,స్థానికులు గర్వంగా ఉందని తెలిపారు.

## పాఠశాలలను సందర్శించిన ఎంఈఓ వెంకట్



**పరిగి,మార్చి 12 ( నవభూమి) :-**వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని బాస్పల్లి,రత్న నాయక్ తండా, గొడుగోని పల్లి పాఠశాల లను దోమ మండల ఎంఈఓ వెంకట్ సందర్శించి పలు అంశాలను పరిశీలించారు.ఇందులో భాగంగా మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేసారు.అనంతరం ఎం ఈ ఓ వెంకట్ మాట్లాడుతూ మెనూ ప్రకారం భోజనం అందిస్తూ రుచికరంగా చేయాలని తగు సూచనలు చేయటం జరిగిందిఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 ఫలితాలో స్టేట్ 17 ర్యాంకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా 1వ ర్యాంక్ సాధించిన కల్వరాల వాసి అజయ్ కుమార్ రెడ్డి



**వీపనగండ్ల మార్చి 13 నవభూమి:-**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన గ్రూప్ 2 ఫలితాలో వీపనగండ్ల మండలం కల్వరాల గ్రామానికి చెందిన జన్నుంపల్లి అజయ్ కుమార్ రెడ్డి, తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్ 2 ఫలితాలలో స్టేట్ 17వ ర్యాంకు సాధించి అలాగే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా 1వ ర్యాంక్ సాధించారు. అజయ్ కుమార్ రెడ్డి తండ్రి సత్య శీలా రెడ్డి, ఎంతో ఉన్నతమైన చదువులు చదివించి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రుల కన్న కలలను జన్మనిచ్చిన కల్వరాల గ్రామానికి గౌరవలమని అన్నారు. తన ప్రయత్నాన్ని ఎంతో శ్రమతో గ్రూప్ 2 రాష్ట్రంలోనే 17వ ర్యాంకు, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా 1వ ర్యాంక్ సాధించారు. గ్రూప్ 2 ఫలితాల్లో ర్యాంకులు సాధించినందుకు గ్రామం ప్రజలు, పెద్దలు తోటి శ్రేయోభిలాషులు, రాజకీయ నాయకులు, అజయ్ కుమార్ రెడ్డి కి, అభినందనలు తెలిపారు.

## సీపీ గౌస్ ఆలం సుడిగాలి పర్యటన

**కరీంనగర్-నవభూమి::** పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం బుధవారం కరీనగర్‌లో సుడిగాలి పర్యటన చేశారు. నగరంలోని ప్రధాన కూడళ్లు టవర్‌సర్కిల్, బస్టాండ్, ఇందిరాచౌక్ తదితర ప్రాంతాలను సందర్శించి ట్రాఫిక్ నియంత్రణపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఇంటర్‌మీడియట్ పరీక్షలు జరుగుతున్నందున పలు పరీక్ష కేంద్రాలను సందర్శించారు. పరీక్షలు జరుగుతున్న తీరును అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు.

## ఘనంగా ఎర్రబెల్లి ఉష దయాకర్ రావు వివాహ వార్షిక మహోత్సవ వేడుకలు

■ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు





**రాయపర్తి మార్చి 12 (నవభూమి):** రాయపర్తి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయం లో మండల పార్టీ ఆధ్వర్యంలోరాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు - ఉషామ్మ దంపతులకు" పెళ్లిరోజు శుభ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన. అనంతరం మండల నాయకులు మాట్లాడుతూ ఉషా దయాకర్ రావు దంపతులు ప్రజాసేవలో ఎప్పుడు ముందుంటున్నారని ఎలాంటి ఆపద వచ్చినా కష్టాలు వచ్చినా ముందుండి నేనున్నానంటూ భరోసా ఇస్తున్నారని ఇలాంటి దంపతులకు ఆ భగవంతుడు ఆయురారోగ్యాల ఇవ్వాలని ఉషా దయాకర్ రావు అభిమానులు మండల నాయకులు సీనియర్ నాయకులు కోరుకున్నారు . ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి,మండల పార్టీ ముఖ్య నాయకులు బందెల బాలరాజు, ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, ఆనంతుల కృష్ణ రెడ్డి, గబ్బేట యాకయ్య, యాదగిరి రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి లిచందు రామ్,యూత్ నాయకులు చందు సతీష్, సాంబ శివ, ఐత రవి, ఉబ్బని కిషోర్, పిరని రాజు, పిరని రవీందర్, కృష్ణ కాంత్, ఉష దయాకర్ రావు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్ష పార్టీల సర్పంచుల బిల్లుల నిలిపివేత

■ సర్పంచుల సంగం నాయకులు రాజిరెడ్డి



**పరిగి, మార్చి 12 ( నవభూమి ):-** 2019-2024 మధ్య కాలం లోని సర్పంచులు తొంబై శాతం ప్రతి పక్ష (బీఆరెస్ )పార్టీ అనుకూల సర్పంచులే ఉంటారని ప్రభుత్వ పాలకులు సర్పంచులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు ఇవ్వడం లేదని సర్పంచుల సంగం నాయకులు కె రాజిరెడ్డి పేర్కొన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల మొదటి రోజు మాజీ సర్పంచులు బిల్లుల చెల్లింపుల కోసం. అసెంబ్లీ కి వెలుతారన్న సమాచారం మేరకు దోమ పోలీసులు బుధవారం దోమ మండల కేంద్ర సర్పంచ్ కె రాజిరెడ్డి ఇంటికి వెళ్లి హౌస్ అరెస్ట్ చేసి ఎక్కడ వెళ్ళవద్దని జిల్లా పోలీసు అధికారుల ఆదేశాలను రాజిరెడ్డి కి వివరించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిరంకుశ వైఖరి పై మండి పడ్డారు పోలీసులతో నీరసనలను అనుగదొక్కిన పార్టీలు ఏమయ్యాయో గుర్తు చేస్తూ మాజీ సర్పంచులకు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు యేనమిది వందల కోట్లకు పైగా చెల్లించాలని ప్రభుత్వమే లెక్కలు చెప్పి ఇవ్వకుండా కాలయాపన చేస్తూ మాజీ సర్పంచిలను ఇబ్బందుల పాలు చేస్తున్న ప్రభుత్వం ఎక్కువ రోజులు మనుగడ సాధించదని అన్నారు వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఇరవై కోట్లకు పైగా బిల్లులు రావాల్సిన విషయం గుర్తు చేస్తూ ప్రభుత్వ పెద్దలు అప్పుల పాలు అయిన మాజీ సర్పంచ్ లను ఆదుకోవాలని రాజిరెడ్డి కోరారు

## మొదటి సీనియర్ సిట్టింగ్ వాలీబాల్ ఛాంపియన్ షిప్ - 2025 విజేతలను అభినందించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి




**రాయపర్తి మార్చి 12 (నవభూమి):** రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మొదటి సీనియర్ సిట్టింగ్ వాలీబాల్ ఛాంపియన్షిప్ 2025 విజేతలను అభినందించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ తరపున200 టీ షర్టులను పంపిణీ చేయడం జరిగింది. ఈ రాష్ట్రస్థాయి క్రీడలకు రాష్ట్రం నలుమూల నుంచి సుమారుగామొత్తం 200 దివ్యంగా సిట్టింగ్ వాలీబాల్ క్రీడాకారులు పాల్గొనడం జరిగింది .ఈ మొదటి తెలంగాణ రాష్ట్ర స్థాయి పురుషులు %డ% మహిళల సిట్టింగ్ వాలీబల్ ఛాంపియన్ షిప్-2025 మార్చి 10,11వ తేదిన పారా వాలీబాల్ అసోసియేషన్ అధ్వర్యంలో, ఈ అసోసియేషన్ అధ్యక్షులు, పీసీఐ కార్యనిర్వాహక సభ్యులు సింగారపు బాబు ఘనంగా జరిపించారు. సోమ,మంగళవారాల్లో గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన ఈ క్రీడలకు రాష్ట్రం నలుమూలల నుండి 200 మంది క్రీడాకారులు వివిధ జిల్లాల తరుపున ప్రాతినిధ్యం వహించారు. వరంగల్ జిల్లా టీం మొదటి ఛాంపియన్ గా అవతరించింది. రన్నర్ అప్ గా మేడ్చల్ టీం వచ్చింది. మిగిలిన జిల్లాల టీంలు కూడా తమ ప్రతిభను కనబరిచారు.. ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి 200 మంది క్రీడాకారులకు టీ షర్ట్స్ లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు సంధి దేవేందర్ రెడ్డి, కిరణ్, సాయి తదితరులు పాల్గొన్నారు



## నిరుద్యోగ యువకులు ఉపాధ్యమార్గాలు ఎంచుకొని లబ్ధి పొందాలి


### వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్ మార్చ్ 12 నవభూమి ప్రతినిధి:-**నిరుద్యోగ యువతీ యువకులు ఉపాధి మార్గాలను ఎంచుకొని లబ్ధి పొందాలని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పేర్కొన్నారు బుధవారం వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్తగడిసమీపంలో నూతనంగా ఏర్పాటు చేయబడిన బి టి ఎస్ కాలనీకి చెందిన గోపాల్ ప్రైమ్ కార్ డీటైలి ని ప్రారంభించిన వికారాబాద్ బిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అభినందించారు, యజమాని గోపాలు ను అతిథి రంజాన్ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేటలో మంథని సీఐ అవగాహన సదస్సు





**రామగిరి మార్చి 12 నవభూమి:-**శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవని రామగిరి మండలంలోని బేగంపేటలో బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మంథని సిఐ రాజు హెచ్చరించారు. గ్రామాల్లో ఎవరైనా శాంతి భద్రతలకు ఆటంకం కల్పిస్తే వెంటనే 100(వంద)కు డయల్ చేయాలని సూచించారు. మొబైల్ ఫోన్ వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని ఎవరైనా ఫోన్ లో మీ ఓటీపీలు లేదా ఎకౌంటు నంబర్ చెప్పండనే కాల్స్ కు స్పందించవద్దని సైబర్ మాయదాల్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. బేగంపేటలో గంజాయి,మత్తు పదార్థాలు, గుడుంబా అమ్మినా, సేవించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ తప్పనిసరి అని, వాహన సంబంధిత పత్రాలు లేకుంటే ఫైన్ వేసి వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. గ్రామాల్లో పోలీస్ నిరంతరం నిఘా ఉంచి పర్యవేక్షిస్తున్నామని సిఐ రాజు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ దివ్య, కానిస్టేబుల్ శరత్, సిబ్బంది పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలి

- పెండింగ్‌లో ఉన్న ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి
- ఖాళీగా ఉన్న బోధనా సిబ్బందిని వెంటనే భర్తీ చేయాలి
- విశ్వవిద్యాలయాల బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాంట్ కేటాయించాలి. రోజుకో చోట ఫుడ్ పాయిజన్ నిత్య కృత్యం
- యూనివర్సిటీల్లో స్వీయ ఆర్థిక స్వావలంబన పేరుతో ఇబ్బడి ముబ్బడిగా ఫీజులు పెంచి విద్యార్థుల రక్తం తాగుతున్నారు
- (ఏబీవీపీ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్ ఆరోపణ

**చేవెళ్ల, మార్చి 12 నవభూమి :**బడ్జెట్ లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలని, పెండింగ్ లో ఉన్న ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రాష్ట్ర కార్యవర్గ కమిటీ పిలుపుమేరకు చేవెళ్ల మండల కేంద్రంలో ఏబీవీపీ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టబోయే రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం "విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొస్తామని, అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తామని అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యారంగంపై సవితితల్లి ప్రేమ చూపిస్తుందని మండిపడ్డారు. గత సంవత్సర బడ్జెట్ లో కేవలం 7% నిధులే కేటాయించిందని, వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదన్నారు. చిన్న రాష్ట్రాలైన ఈశాన్య రాష్ట్రాల్లో సైతం వాటి బడ్జెట్లో 12-13% నిధులు కేటాయిస్తుంటే తెలంగాణ రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్రం లో 90 మంది విద్యార్థులు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులేనని, వారందరూ కూడా ఫీజ్ రియంబర్స్మెంట్ , స్కాలర్షిప్స్ మీద ఆధారపడి విద్యను అభ్యశిస్తున్నారన్నారు. కానీ ఈ ప్రభుత్వం సుమారు 8000 కోట్ల రూపాయలు పెండింగ్ లో పెట్టి పేద వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల దగ్గరనుండి యాజమాన్యాలు అడ్డగోలుగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని, ఆ ఫీజులు కట్టలేక చాలా మంది విద్యార్థులు విద్యను మధ్యలోనే ఆపేస్తున్నారని, విద్యను పూర్తి చేసిన విద్యార్థులు సైతం సర్టిఫికెట్లు కూడా పొందలేక పోతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఫీజ్ రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయలేదని ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛంద బందుకు పిలపునిచ్చాయని, అనేక ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. విశ్వవిద్యాలయాలకు వాటి బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాంట్ పెంచకుండా ప్రైవేటు యూనివర్సిటీల వలె విద్యార్థుల దగ్గర నుండి




ఫీజులు వసూలు చేసి జీతాలు ఇచ్చే పరిస్థితి దాపురించిందన్నారు. అన్ని యూనివర్సిటీల్లో స్వీయ ఆర్థిక స్వావలంబన పేరుతో ఇబ్బడి ముబ్బడిగా ఫీజులు పెంచి విద్యార్థుల రక్తం తాగుతున్నారన్నారు. అలాగే గురుకులాల్లో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలో 83 మంది పేద పిల్లలు మరణించారని అయినా ఈ ప్రభుత్వం మొద్దునిద్ర వీడట్లేదన్నారు, ఈ మరణాలకు ప్రభుత్వానిదే బాధ్యత వహించాలని అన్నారు.ఆర్బాటంగా ఏర్పాటు చేసిన కామన్ మెనూ కార్యక్రమం అటకెక్కిందని, రోజుకో చోట ఫుడ్ పాయిజన్ నిత్య కృత్యం అయ్యిందన్నారు. చాలా వరకు గురుకులాలు, డిగ్రీ కళాశాలలు, కళాశాలలు పక్కా భవనాలు లేక అందులో చదివే పిల్లలు నరకయాతన అనుభవిస్తున్నారన్నారు. రాష్ట్ర పరిధిలోని 11 విశ్వవిద్యాలయాల్లో ఇది వరకే మంజూరు అయినా టీచింగ్ పోస్టులు 2878 అయితే ప్రస్తుతం కేవలం 753 మంది మాత్రమే టీచింగ్ ఫ్యాకల్టీ పనిచేస్తున్నది అంటే 70 ఖాళీలతో కాలం వెళ్లదీస్తున్నాయన్నారు.3 స్పెషలైజ్డ్ యూనివర్సిటీల్లో 50 ఖాళీలు దర్శనమిస్తున్నాయన్నారు. యూనివర్సిటీలకు లను నియమించి చేతులు దులుపుకున్న ప్రభుత్వం యూనివర్సిటీ లకు సంబంధించి కీలక నిర్ణయాలను తీసుకునే పాలకమండళ్ళను నియమించలేదన్నారు.రాష్ట్రం లోని 149 డిగ్రీ కళాశాలల్లో 4059 టీచింగ్ పోస్టులు మంజూరు అయితే 2598 టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వృత్తి విద్యా కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలలు,జూనియర్ కళాశాలల్లో ఇప్పటికి గెస్ట్ లెక్చరర్లే దిక్కన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారసమయం లో అనేక హామీలు,గ్యారెంటీ లు ఇచ్చి అధికారంలోకి వచ్చి హామీలు నెరవేర్చకుండా విద్యార్థులను,నిరుద్యోగులను నట్టేటముంచిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఒక సంవత్సర కాలంలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం అని సంవత్సర కాలం దాటినా 20 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వ కాలంలో ఇచ్చిన నోటిఫికేషన్ తమ ఖాతాలో వేసుకుంటున్నదని దుయ్యబట్టారు. యువ వికాసం పేరుతో 5 లక్షల రూపాయల కార్డు లను యువతకు జారీ చేస్తామని,విద్యార్థులకు ల్యాప్ టాప్ లు,ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని అరచేతిలో వైకుంఠం చూపించి ఓట్లు దండుకుని ఇప్పుడు వెర్రి వేషాలు వేస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందన్నారు. వెంటనే ఈ బడ్జెట్ లో విద్యారంగానికి 15 నిధులు కేటాయించడంతో పాటుగా, వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ ను విడుదల చేయాలని,విద్యారంగంలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని, యూనివర్సిటీలకు బ్లాక్ గ్రాంట్ ను వాటి బడ్జెట్ మేరకు పెంచాలని డిమాండ్ చేశారు. లేకపోతే విద్యార్థి ,నిరుద్యోగ సమాజం ఈ ప్రభుత్వాన్ని ఉపేక్షించబోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్, శివ, సంధ్య, పూజిత,తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు పది వేలు వేతనం చెల్లించాలి

- ఏఐటీయూసీ నేత నిమ్మటూరి రామకృష్ణ

**సత్తుపల్లి, నవభూమి, మార్చి 12 :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా మధ్యాహ్నం భోజనం కార్మికులకు నెలవారి వేతనం పదివేల రూపాయలు ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి అమలు చేయాలని ఏఐటీయూసీ నేత, మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు నాయకుడు నిమ్మటూరి రామకృష్ణ కోరారు. బుధవారం వేంసూర్ రోడ్డు లోని తాపీ వర్కర్స్ యూనియన్ భవనం లో మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మధ్యాహ్న భోజన పథకంవర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు కుంట వెంకమ్మ అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం కార్మికులకు 2023 ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కార్మికులకు ముడువేల వేతనాన్ని పదివేలకు పెంచుతామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో మధ్యాహ్న భోజన కార్మికులకు బడ్జెట్లో నిధులు పెంచడం ద్వారా కార్మికులకు ఇచ్చిన వాగ్దానం అమలు చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత పది నెలకాలంగా




కోడి గుడ్ల కొనుగోలు బిల్లులు, 9, 10 తరగతుల మెనూ బిల్లులు చెల్లించలేదన్నారు. 2023 అక్టోబర్ నుంచి 2024 జనవరి వరకు సీఎం పోషకాహారం పథకానికి నిధులు కేటాయించి పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. పెరిగిన నిత్యవసర ధరలను అనుగుణంగా మెనూ చార్జీలను పెంచాలన్నారు. రాగి జావా తయారు చేయుటకు గ్యాస్ బిల్లులు, వంట పాత్రలను ప్రభుత్వమే అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల పార్టీ కార్యదర్శి తడకమళ్ళ యోబు, ఏఐటీయూసీ సత్తుపల్లి మండల కార్యదర్శి తలగారపు రామారావు, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి మహాదేవ లక్ష్మి, పాల్గొన్నారు.